# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 14 ఆగస్టు , 2025 | పేజీలు :6


## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ




## మహిళలు ఆర్థికంగా

# బలోపేతం కావాలి



### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మహిళలకు వివిధ పథకాల కింద ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అందుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని రాష్ట్ర ఎస్సీ ,ఎస్టి ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ,ఇబ్రహీం నగర్ (శ్రీరాములపల్లి)గ్రామంలో ని రైతు వేదికలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ యువతులకు కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లు పంపిణీ చేశారు .జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో ఇబ్రహీం నగర్ ,చిల్వకోడూర్,వెనుగుమట్ల గ్రామాలలోని దళిత యువతులు 122 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లను పంపిణీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు .గతంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన ,కుట్టు మిషన్లు రానివారు ఎవరైనా ఉంటే ఎస్సీ కార్పొరేషన్ ఈడీతో మాట్లాడి వారికి మిషిన్లు మంజూరు అయ్యేందుకు ప్రయత్నం చేస్తానన్నారు .ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థిక స్వావలంబ దిశగా అడుగులు వేయాలని ,ప్రభుత్వం మహిళలకు సోలార్ ప్లాంట్లు ,ఆర్టీసీ బస్సులు ,కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు .మహిళలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని వారికి సన్న బియ్యం ఇస్తున్నారా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, మహమ్మద్ అబ్దుల్ మజీద్, ఆర్ఐ లు జీవన్, అనూష, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో

# కంట్రోల్ రూం ఏర్పాటు

### 24/7అందుబాటులో..
### వివిధ శాఖల అధికారులు..
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 13 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు . రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ కార్యాలయాల్లో, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు త్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దాం



### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే


**ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల :** డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే యువతకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోలీస్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.జిల్లాలో అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లాలో ఈసంవత్సరం 40 కేసులల్లో 98 మందిని అరెస్ట్ చేసి 3.700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం అధికారులతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,సి.ఐ లు నటేష్,రవి,ఆర్ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు శ్రీకాంత్, ప్రేమంనందం, జునైద్, శ్రవణ్, శ్రీనివాస్, రమేష్, పోలీస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడ మైదాన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొల్లపల్లి మండలం యువకులు గతకొంతకాలంగా క్రీడా మైదానానికి స్థలం లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి గ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌లతో చర్చించి క్రీడా మైదాన నిర్మాణం కోసం ఏడు ఎకరాల భూమిని కేటాయించాగా ప్రొసీడింగ్ కాఫీని యువకులకు ఇటీవలే అందజేశారు.బుధవారం క్రీడా మైదానానికి నిర్మాణ పనులకు, భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభ ఉంది. వారికి సరైన వేదికలు కల్పించాలనే లక్ష్యంతోనే ఈ మైదానం ఏర్పాటు జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు.,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## వరద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వర్ రావుపేట గ్రామ శివారులోని వరద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మృతుని ఎత్తు 5ఫీట్ల 2అంగుళాలు ఎత్తు ఉండి నీలం రంగు షర్ట్, నీలం రంగు కాటన్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే ఈ 8712656795 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ..

**ప్రజాపక్షం/బైంసా:** గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ రాష్ట్రంలో నేడు మాదకద్రవ్యాల ప్రభావంతో యువత,విదాయర్థులు ఏ విధంగా బలి అవుతున్న సంగతి వాటినుంచి యువతను బయటకు తీసుకొని రావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల నిరంతరం చైతన్యవంతమైన ఉద్యమాన్ని రాబోయే రోజుల్లో చేయాల్సిన అవసరమందని ఈ మహమ్మారి నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్నా పెద్ద భూతమని దాన్ని తర్మికొట్టవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరూ తీసుకొని సమాజానికి దేశానికి ఉత్తమ పౌరులను అందించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఓం ప్రకాష్ వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ డా.పవన్ కుమార్ డా.శంకర్ దా పీజీ రెడ్డి డా.సంతోష్ కుమార్ డా.కల్పన డా.నహీదా మజర్ అబ్దుల్లా సురేందర్,కిషన్ శ్రావణ్య అర్పిత రామ్మోహన్ ఉజ్మ సమరిన్ వాహిద్ ఇర్ఫాన్ విద్యార్థులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామినై అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

## మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారని సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ అన్నారు. బుధవారం నషా ముక్త్ భారత్,యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం లో భాగంగా సిరిసిల్ల పట్టణ కేంద్రం లోని జెడ్ పి హెచ్ఎస్ గీత నగర్ బాలికల ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మాదక ద్రవ్యాల అవగాహన కలిగించే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతులు మాత్రమే రక్తదానం చేయాలి



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఆరోగ్యవంతులు మాత్రమే రక్తదానం చేయాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధర్మపురి పట్టణంలోని మాతృ శ్రీ ఏసి ఫంక్షన్ హాల్‌లో ధర్మపురి బ్లడ్ బ్యాంక్‌పేరుతో ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల క్రితం ధర్మపురి పట్టణానికి చెందిన బందారి అనిల్, కస్తూరి శరత్ బ్లడ్ బ్యాంక్ గ్రూపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేసే వ్యక్తులు ఆరోగ్యవంతమైన పోషకాలు కలిగి ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఆయన అన్నారు. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, లక్ష్యాలు సాధించగలుగుతారని ఆయన పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోరాదని ఆయన సూచించారు. తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 32 మంది యువకులు రక్తదానం చేశారు. జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌కు రక్తాన్ని అందించారు. నూతన దోస్తర్లకు జ్యోతి ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తనమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందారపు రామకృష్ణ, డాక్టర్ మామిడి వినయ్, టీచర్లు గొల్లపల్లి గణేష్, చల్ల శ్రీనివాస్, గరిగె శ్రీనివాస్, వేముల గోపి కృష్ణ, శ్రీనివాస్, సాయి ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి, కేరళ ఇంగ్లీష్ మీడియం, ఆంగ్లో వేదిక్ కాన్వెంట్, ఏసిఈ హైస్కూల్‌కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలలో డాగ్ స్క్వాడ్, తనిఖీలు



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో బాంబ్ స్క్వాడ్,బాంబ్ డిస్పోజల్ తనిఖీలు చేపట్టినట్టు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భద్రత చర్యల్లో బాగంగా జిల్లా లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొండగట్టు దేవస్థానంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సహకారంతో భద్రతా తనిఖీలు నిర్వహించామని, తనిఖీల్లో బాగంగా ఆలయ ప్రధాన ద్వారం , మండపాలు, భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు ,ఆలయ పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించామని,అనుమానాస్పద వస్తువులు,సంచుల పై బాంబ్ స్క్వాడ్ టీమ్,స్థానిక పోలీస్ సిబ్బంది తో కలిసి తనిఖీలు చేశామని ఆయన తెలియ జేశారు. ఆలయ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులు, వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 కు సమాచారం ఇవ్వాలనీ భక్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కెరమెరి:** మండలంలోని ఝరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ మధుకర్ అవగాహన కల్పించారు. ప్రజలను మాదక ద్రవ్యాలపై చైతన్యవంతులను చేయాలని అన్నారు. అనంతర మాదకద్రవ్యాల నిర్మూలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల వాడకం రోజు రోజుకు పెరుగుతుందని అన్నారు. అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా యువత పెడదారి పడుతున్నారని అది ఒక వ్యసనంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన బత్తిని సుమన్ వివాహం బుధవారం ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్‌లో జరిగింది. అలాగే ధర్మపురి పట్టణానికి చెందిన రొట్టె శ్రీనివాస్ కూతురు యమునా వివాహాలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి తహసీల్దార్‌గా శ్రీనివాస్

**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి మండల నూతన తహశీల్దార్‌గా అరకొండ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల రూరల్ తహశీల్దార్‌గా ఉన్న శ్రీనివాస్ ఇటీవల బదిలీ పై ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామిని ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ స్వామి వారి శేష వస్త్రం కప్పి సన్మానించారు. వేద పండితులు బొజ్జ రమేష్ ఆశీర్వచనం అందజేశారు. ధర్మకర్తలు సాయి, అర్చకులు నర్సింహా మూర్తి తదితరులు ఉన్నారు.

## గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం




**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాయంలో గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. గణేశ్ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ శాయశక్తుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, బోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఎటిసి సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ సెంటర్లో అడ్మిషన్ల ప్రక్రియ పోస్టర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 202526/27 విద్యా సంవత్సరానికి ఐ.టి.ఐ లలో అడ్మిషన్ కొరకు ఈ నెల 6 వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్లను {పదో తరగతి, కుల ధృవీకరణ, స్థానిక (లోకల్) స్టడీ (కనీసం 6 తరగతులు తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారని వివరించారు. తీసేని ఆన్లైన్లో మీ పాసుపోర్ట్ సైజ్ ఫోటోతో సహా స్కాన్ చేసి అప్ లోడ్ చేసుకోవాలని సూచించారు. https://iti.telang ana.gov.in అనే వెబ్ సైట్ నందు, మీ మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. సిఎంసి మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్,మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలసిస్ డిజైనర్ పైన తెలిపిన ఏటీసీ ట్రేడ్ లలో అవకాశం ఉన్నదని వెల్లడించారు. 8ఆగస్టు 2025 నాటికి అభ్యర్థికి కనీసం 14 సంవత్సరాలు నిండి ఉండాలని, అభ్యర్థుల మార్కులు, రిజర్వేషన్, స్థానికత, మీ ఆప్షన్ ల ఆధారంగా సీట్ (అడ్మిషన్) కేటాయిస్తారని స్పష్టం చేశారు. ఐటీఐలో కూడా అప్లికేషన్ స్వీకరించరని, ఆన్లైన్ లో మాత్రమే అప్లై చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘువేందర్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలి



**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** మండలంలోని మాడేగాం గ్రామంలో పరమేశ్వర వివో సామజిక చేకూర్పు నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభ వంతుల సంఘాలు వయో వృద్ధుల సంఘాలు,కిషోర బాలిక సంఘాల ఏర్పాటు గురించి ఏపీఎం బోస్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సారాల మహిళలకు లోన్ భీమా,ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పడం జరిగింది.దివ్యాంగుల సంఘాలలో చేరే వారికి సకలాంగులు వికలాంగుల పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయల మ్యారేజ్ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుందని వారికి సంబంధించిన కాలిపర్స్ గాని ట్రై సైకిల్స్ గాని ఈ సంఘాలలో మాట్లాడుకో వచ్చని వివరించారు.60 సంవత్సరాలు నిండిన మహిళలందరినీ రుద్దమైన సంఘాలలో చేర్చాలని చెప్పడం జరిగింది.15 నుంచి 18 సంవత్సరాల కౌమార బాలికల సంఘాలు ఏర్పాటు చేయడం ఏర్పాటు చేయాలని వీరికి ఆరోగ్య సమస్యల మీద,చదువు మీద వచ్చే బెనిఫిట్స్ గురించి ఇందులో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీ సాయన్న,వివో ఏ త్రివేణి,సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదవాలి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు.పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అద్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తే అధికారులకు సమాచారం అందించాలని,తద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టా వచ్చని,ఈ యుక్తవయసులో మా దగ్గర అయినటువంటి గంజాయి పోగాకు మందు వంటి వాటిక అలవాటు పడితే జీవితం పెడదారిణ పడుతుందని,అటువంటి వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకోవాలని మంచి మార్గంలో ఉంటూ ఉన్నత శిఖారాలు అధిరోహించాలని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సరిత,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్ రెడ్డి,స్టూడెంట్ కౌన్సిలర్ సత్యనారాయణ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేయాలి..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** పాఠశాలలోని విద్యార్థులు సమాజంలో మాదకద్రవ్యాల నిరోధానికై కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి మూడారపు పరమేశ్వర్ పిలుపునిచ్చారు.మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞలో భాగంగా బుధవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఈదిగాం యందు విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడాలని కోరారు.విద్యార్థులు పౌరులను,తమ తల్లిదండ్రులను మాదకద్రవ్యాల వినియోగం పై చైతన్యం కలిగించాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల అమ్మకాల వివరాలను కానీ,వాటిని వాడుతున్న వారి విషయాలు కానీ అధికారులకు సూచించి సమాజ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరాజారాణి,ఉపాధ్యాయులు మోహన్ రావు,మణిందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నుండి కార్పొరేట్లు వైదొలగాలి




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** క్విట్ ఇండియా స్ఫూర్తితో భారత్ ను దోచుకుంటున్న ఎమ్మెన్సీలు,కార్పొరేట్ లు భారతదేశాన్ని వదిలి వెళ్లాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ట్రంప్ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా,సంఘాట నాయకులు మాట్లాడుతూ భారత దేశం కార్పొరేట్ల దోపిడితో విలవిలలాడుతోందని,వ్యవసాయ రంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని వ్యవసాయ వాణిజ్యాన్ని కార్పొరేట్ లు సొంతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని,మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల దోపిడితో విలవిలలాడుతోందని,వ్యవసాయ రంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని వ్యవసాయ వాణిజ్యాన్ని కార్పొరేట్లు సొంతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహారిస్తున్నదని విమర్శించారు. మూడు వ్యవసాయ చట్టాలు తీసుకురావడం నాలుగు లేబర్ కోడ్లు రూపొందించడంతో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ఎమ్మెన్సీలకు సేవ చేస్తున్నదని అర్థమవుతుంది మోడీ ట్రంప్ నా స్నేహితుడని చెబుతూ ఉంటే ట్రంప్ మాత్రం 50 శాతం సుంకాలు విధిస్తూ భారత్ ను దెబ్బతీయడానికి చేస్తున్నడని ఇప్పటికైనా మోడీ ప్రజల వైపు నిలబడతాడా, లేక ట్రంప్ కు మదతిస్తాడా తేల్చుకోవాలిఆ అని సవాస్ విసిరారు. స్వామినాధన్ కమిషన్ రిపోర్ట్స్ ప్రకారం పెట్టుబడికి 50శాతం పెంచి పార్లమెంట్ లో కనీస మద్దతు ధరల చట్టం చేయాలని,దేశవ్యాప్త రైతాంగ రుణమాఫీ చేయాలని రైతాంగం కోరుతుంటే కర్షక కార్మిక వ్యతిరేక విధానాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని ప్రజలు ఈ విధానాలను ఓడిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిరామయ్య, దుర్గ నూతన్ కుమార్ జె.రాజు, కే.రాజన్న, భూక్య రమేష్, దాకుర్తి తిరుపతి,ఎం.హరిత, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** సమాజం లోని ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు కోరారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి లో సమతౌల్యం లోపించడంతో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని,వనరులను కాపాడుకోవాలని అన్నారు.అనంతరం ఈ రోజు ఉదయం తమ తల్లితో కలసి మొక్కలు నాటిన 15 మంది విద్యార్థుల వివరాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పోర్టల్ లో నమోదు చేసి ఫోటో తో కూడిన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను విద్యార్థులకు అందచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులక నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో విజేతలను బహుమతులు అందచేశారు. అంతకు ముందు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను ఉపాధ్యాయులు, విద్యార్థులు చేసారు. ఈ కార్యక్రమంలో తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, రాపర్తి కిషన్ ప్రసాద్, సయ్యద్ ఫరాజ్, గడప దీప్తి, బాదోల్ల రవి కుమార్, విజయకుమార్, లక్ష్మ ణ్ రావు, మేకల చందన, షఫీ, , నామాల సురేష్, రాజేందర్, వినోద్‌రాజ్, రాజ్ శ్రీనివాస్, జ్యోతి, పుప్పాల స్వప్న, రమేష్, సృజన, గంగాధర్, ఝాన్సీరాణి, ప్రకాశ్ పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు దుస్తుల అందజేసిన లయన్స్ క్లబ్..



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ అన్నదాత ఆద్వర్యంలో బుధవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 10 మంది అనాథ పిల్లలకు దుస్తులను పంపిణి చేసిన సభ్యులు.అదే విధంగా పేద వృద్దురాలు సూరారపు నర్సవ్వకు 2వేల రూపాయల విలువైన నిత్యావసర సరకులు,వెయ్యి రూపాయల నగదు అందజేశారు.క్లబ్ అధ్యక్షుడు లయన్ సాదుల వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనాదిగా భారత దేశం దాతృత్వానికి పెట్టింది పేరని,గౌతమ బుద్ధుడు తమ సర్వస్వాన్ని దానం చేసి నిస్వార్థ జీవితాన్ని గడిపారని గురుచేశారు.లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడటం ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత కార్యదర్శి రాఛమల్ల రాజశేఖర్,కోశాధికారి పీసర రాంచంధర్,డిసిలు పాలెపు సుదర్శన్,వెంకటేశ్వర్లు,విశ్వశాంతి గురుకుల విద్యాలయం డైరెక్టర్ గడ్పాల్,సుభాష్,ప్రధానోపాధ్యాయురా లు సునీత తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని కిస్టాపూర్ గ్రామంలో సోలంకి శ్రీకాంత్(26) వ్యవసాయంలో అధికంగా అప్పులై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని ఎస్సై ఇమ్రాన్,తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడి భార్య తీజ్ పండగ సందర్భంగా పుట్టింటికి వెళ్ళాగా ఎవరు లేని సమయంలో ఆయన ఇంటిలోనే ఉరి వేసుకుని చనిపోవడం జరిగిందని అన్నారు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## యూనివర్సిటీ సాధనకు కదలిన యువతరం..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని గ్రాడ్యుయేట్ విద్యార్థులు,సామాజిక సంఘాల,మానవ హక్కుల సంఘాల ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ అవశ్యకతపై అవగాహన కల్పిస్తూ యూనివర్సిటి అవశ్యకతపై అవగాహన కల్పిస్తూ యూనివర్సిటీ సాధనకై కదిలిన యువకులు అడువుల జిల్లా ఆదివాసుల జిల్లాకు ఉన్నతమైన విద్య అందాలంటే యూనివర్సిటీని కేటాయించాలని తద్వారా ఉన్నత విద్య అదరికీ అందుబాటులోకి వస్తుందని బుధవారం తహసీల్దార్ ఎమేక్మ కలీం కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్,రాథోడ్ సందీప్,రాజు,కృష్ణ,సతీష్,మహేందర్,మైపాల్,మండలంలోని యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అన్వర్ అలీ..

**ప్రజాపక్షం/ముథోల్:** ఆగస్టు 13వ తేదీ నుండి 16 వరకు మూడు రోజుల పాటు భారీ వర్షాలు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముథోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వైపు ఎవరు వెళ్లవద్దని పేర్కొన్నారు.వర్షాలు అధికంగా కురుస్తున్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడమే మేలని వెల్లడించారు.అత్యవసర సమయంలోనే బయటికి వెళ్లాలన్నారు.అదేవిధంగా చెట్లకింద నిలబడడం,విద్యుత్ స్తంభాలను తాకడం,విద్యుత్ కనెక్షన్ ఉన్న పరికారాలను తగు జాగ్రత్తలతో ఉపయోగించాలని తెలిపారు.ప్రజలకు ఏవైనా ఇబ్బందులు కలిగినట్లయితే గ్రామ పంచాయతీకి సంప్రదించాలన్నారు.

# జనజీవనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లాలో జనజీవనానికి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి వాగులు జిల్లా ఎస్పి కాంతిలాల్ సుభాష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జన జీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు. వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు భారీ వర్షాలు కురిసే సమయంలో చేనులలో, అడవులకు వెళ్లకూడదని తెలిపారు. జిల్లాలో గత రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వాగులు, వంకలు ప్రమాదకర పరిస్థితులలో ప్రవహిస్తున్నాయని, అధికారులు రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వంతెనలు, వాగులు, కాజ్ వేల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరద ప్రభావిత, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసీల్దార్ రియాజ్ అలీ, సిఐ బాలాజీ వరప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వారోత్సవాల ముగింపు సభ



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** ఆగస్టు 9వ తేది ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు, సభలు, ర్యాలీలు నిర్వహించామని, ఇప్పటి వరకు 94 గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు పూర్తయ్యాయని చెప్పారు. ముగింపు సందర్భంగా ఆగస్టు 14వ తేదీన కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివాసి కళా ప్రదర్శన బాల భారతి హైస్కూల్ నుండి మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై, అనంతరం పద్మశాలీ భవన్‌లో సభ జరుగుతుందని వివరించారు. ఈ సభలో ఆదివాసీలు, ఆదివాసి శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, వక్తగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్మ పున్నమ్ హాజరవుతారని తెలిపారు. సభలో జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాల శ్రీ, జిల్లా ఉపాధ్యాక్షులు కోట శ్రీనివాస్, నైతం రాజు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని ప్రభుత్వానికి గుణ పాఠం చెబుతాం

తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి..



**ప్రజాపక్షం/బైంసా :** రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు ఇచ్చి న హామీలను నెరవేర్చడంలో విఫలమై, పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లను అమలు జరిపిస్తానిక ఎన్నిక లు నిర్వహించితే, స్తానిక ఎన్నికలల్లో ఓటు ద్వారా రా ష్ట్ర ప్రభుత్వనికి గుణపాఠం చెప్పి తీరుతారని,తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి అన్నారు. పోశెట్టి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం 69శాతం రిజర్వేషన్ల 9వ సెడ్యూల్‌లో చేర్చి గత పాతికేళ్ల నుండి అమలు చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో, అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీ లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలేని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇకపోతే కేంద్ర ప్రభుత్వం బిసిల మీద నిజాయతీ చిత్త శుద్ధి ఉంటె, అగ్రకుల పేదల కోసం ఇ.డబ్ల్యూ,ఎస్ పేరు మీద అమలు చేస్తున్న 10 శాతం రిజర్వేషన్ల లో ముస్లింలు ఉన్నారు. కావున బీసీ ప్రజల సంక్షేమం కోరే కేంద్ర ప్రభుత్వం తక్షమే ఇ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్లనురద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల స్థానిక ఎన్నికలల్లో బీసీ ప్రజల సంక్షేమం కోసం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వలను అధికారంలోకి రాకుండా ఓడించి తీరుతామని ఆయన అన్నారు.

## ఆర్టీసీ అధికారులు ఏకపక్ష నిర్ణయం సరికాదు



వామపక్ష నాయకులు డిమాండ్..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న అవుట్ గెట్ కోసం 20 ఫీట్లు జాగ వదిలి గోడ నిర్మాణం చేయాలని వామపక్షా నాయకులు డిమాండ్ చేశారు. కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న చోటును పరిశీలించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ కాంపౌండ్ వాల్‌కు అవుట్ గేటుకు 20 ఫీట్ల జాగా వదిలి నిర్మాణం చేయాలని, గత మూడు దశాబ్దాలకు పైగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రావడానికి వీలుగా ఉన్నటువంటి దారిని మూసి వేసి ఒక మనిషి నడవడానికి మాత్రమే ఉపయోగపడే గేటు పెట్టడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని 20 ఫీట్లు స్థలం గేటు కోసం వదిలి గేటు నిర్మించి ప్రజలకు సౌకర్యార్థంగా నిర్మాణం చేయాలని, లేని యెడల ఆందోళన చేస్తామని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేటటువంటి పనులను చేయాలి కానీ పట్టణ ప్రజలు చెబుతున్న వినకుండా ఏకపక్షంగా వ్యవహరించడాన్నీ వ్యతిరేకిస్తున్నామని వెంటనే అధికారులు ప్రజలకు అనూకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నందిరామయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్య రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగెల్లి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, జిల్లా నాయకులు కే.శ్రీనివాస్, చింతకుంట శంకర్, బోసు భూమన్న,సతీష్‌రావు దేశ్ పాండే, గంగా రాములు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ పాఠశాలలో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ నవోదయ పాఠశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం హాజరయ్యారు. ప్రతిజ్ఞలో భాగంగా విద్యార్థులు మాదకద్రవ్యాల రహిత జీవనశైలిని అనుసరిస్తానని, డ్రగ్స్ వ్యసనానికి ఎవరూ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని అధికారులకు అందిస్తానని, తెలంగాణ ప్రభుత్వ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ సంకల్పానికి తోడ్పాటును అందిస్తానని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ప్రేమ్‌కుమార్, ఎస్‌ఐలు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



పాలవేని అంకులు

**ప్రజాపక్షం/ మందమర్రి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మందమర్రి ఏరియా నుండి 12 మంది ప్రతిభావంతులైన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎన్. శ్యాంసుందర్ ప్రకటించారు. ఎంపికైన వారిలో ఎన్‌సిడబ్ల్యూ విభాగానికి చెందిన కోల్‌కట్టర్ పొలవేని అంకులు ఉత్తమ సింగరేణియన్ బిరుదులు దక్కించుకున్నారు. ఆయనకు కొత్తగూడెం ప్రకారం స్టేడియంలో సింగరేణి సిఅండ్ఎండి బలరాం చేతుల మ ఈదుగా ఘన సన్మానం జరగనుంది. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. మిగితా 11 మంది ఉత్తమ ఉద్యోగులను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఏరియా జీఎం దేవేందర్ చేతుల మీదుగా సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

## సిర్పూర్ (టి)లో న్యాయవాదుల బహిష్కరణ



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** ఆసిఫాబాద్ న్యాయవాది నరహరిపై దాడిని ఖండిస్తూ సిర్పూర్ (టి) బార్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం స్థానిక న్యాయవాదులు విధులను బహింష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ మాట్లాడుతూ నరహరిపై దాడి చేసిన నిందితులను ప్రోత్సహిస్తూ అక్రమంగా ఎస్‌సి/ఎస్‌టి అట్రాసిటి కేసు పెట్టడం సమాజంలో విబేధాలు రేపేందుకు తోడ్పడుతున్న రెబ్బెన ఎస్‌ఐ చంద్రశేఖర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి గంట కళ్యాణ్, రైస్ అహ్మద్, ఎం.శంకర్‌రావు, వి.కిషోర్‌కుమార్, టి.దయారాజ్ సింగ్, శ్రీనివాస్, జి.గణపతి, డి.వామన్‌రావు, పి. సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహాలకు హాజరైన మాజీ మంత్రి



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన బత్తిని సుమన్ వివాహం బుధవారం ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్‌లో జరిగింది. అలాగే ధర్మపురి పట్టణానికి చెందిన రొట్టె శ్రీనివాస్ కూతురు యమునా వివాహాలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ కాసిపేట :** అప్పుల బాధతో పాటు తనకు ఉన్న లారీ యాక్సిడెంట్ కావడంతో మరింత అప్పుల పాలవుతానని మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి ముందు ఉన్న రేకులకు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం సోమగూడెంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహమ్మద్ రంజాన్ (45) లారీ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని, ఈ మధ్యనే కొత్త లారీ కొని అప్పలపాలు అయ్యాడని, సోమారం రోజున శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టిసి బస్సుతో యాక్సిడెంట్ అయిందని, ఇంటికి వచ్చిన తన కుటుంబ సభ్యులతో చెప్పి బాధపడి, ఇప్పటికే అప్పుల బాధతో బాధపడుతున్న తను మరింత అప్పుల పాలవుతానేమోనని మానసికంగా కృంగిపోయి తన తండ్రి లుంగితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి కుమారుడు మహ్మద్ హాసన్ బాబా ఫిర్యాదు మేరకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షల సడలింపు

హర్షం వ్యక్తం చేసిన సిపిఐ

**ప్రజాపక్షం/ జన్నారం :** భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షల సడలింపుపై సిపిఐ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఖలిందర్ అలీ ఖాన్ మాట్లాడుతూ గత 27 రోజులుగా సమాజిక ఉద్యమకారులు మండల అభివృద్ధి ఆకాంక్షించే వారు నిరాహార దీక్షల రూపంలో ప్రజా ఉద్యమాన్ని సాగించారు. అటవీ శాఖ ఆంక్షల వల్ల దాదాపుగా మూడు మండలాల పై జన్నారం, కడెం, దండేపల్లి మండలాల అభివృద్ధిపై ప్రభావం ఎంతగానో పడిందని కావున ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పట్టుదలతో ఈ యొక్క ప్రజల ఉద్యమ ఆకాంక్షను గుర్తించి ఈ యొక్క భారీ వాహనాల రాకపోకలను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు.

## అంగన్‌వాడీ సూపర్ వైజర్‌పై బదిలీ వేటు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం, పాలు, బాలామృతం ఎత్తుకెళ్లిన ఘటనకు సంబంధించి చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు, క్రమశిక్షణ రాహిత్యం కారణంగా మండల పర్యవేక్షకురాలు విజయ రాణిపై బదిలీ వేటు వేశారు. ఈ విషయాన్ని సిడబ్ల్యూ్య రసూల్ భీ ధ్రువీకరించారు. పది రోజుల క్రితం మండలంలోని అంగన్‌వాడీ మూడవ సెంటర్ నుంచి బియ్యం, పాలు, బాలామృతం అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని అధికారులకు అప్పగించారు. దీనిపై సిడిపిఓ పద్మ ఆదేశాల మేరకు అధికారులు విచారణ ప్రారంభించారు. విచారణలో భాగంగా ఈ ఘటనకు బాద్యులైన అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సంఘటన మండల పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది. గతంలో ఎడపల్లి మండలానికి డిప్యూటేషన్‌పై వచ్చిన పర్యవేక్షకురాలు విజయ రాణి ఈ ఘటనతో ఆమె డిప్యూటేషన్ ను రద్దు చేశారు. అయితే, పూర్తి స్థాయి విచారణ తరువాత మరిన్ని చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## పంద్రాగస్టు వేడుకకు ముఖ్యఅతిథిగా బీసీ కమీషన్ చైర్మన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ :** మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి గా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను అదనపు కలెక్టర్ నగేష్ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తి వంచన లేకుండా పోరాడాలని కోరారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న అధ్యక్షతన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్వహించాలని డ్రగ్స్ వినియోగించడం, అమ్మడం, కొనుగోలు, అక్రమ రవాణా, నిషేదమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న అన్నారు. వాటి సమాచారాన్ని అధికారులకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం కావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మగ్గిపల్లి భూపతి, అకాడమీ కో ఆర్డినేటర్ దశరథ్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి.రవీందర్, ఎన్.రాజయ్య, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బకాయి బిల్లులు విడుదల చేయాలని డిమాండ్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన జులై బిల్లులు గౌరవ వేతనం 1,12,98,445 నిదులు విడుదలచేసినందుకు ధన్యవాదాలు అని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి అన్నారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయి బిల్లుల విడుదల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇంకను రావలసిన బకాయి బిల్లుల విషయమై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు 3.5 కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉన్నవని అన్నారు. గత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు అనగా కోడిగుడ్డు బిల్లు 9 10 తరగతుల బిల్లు రూ. 2 వేలు గౌరవ వేతనం సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమనగా బకాయిలు ఇవ్వకుండా నాణ్యమైన భోజనం పెట్టాలంటే సాధ్యమయ్యే పని కాదు, ఒక విద్యార్థికి రూ. 25 స్లాబ్ రేటు ఇవ్వాలి లేదా ప్రభుత్వం నిత్యవసర సరుకులు కోడిగుడ్లు, గ్యాస్ సప్లయి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు సిద్దమవుతామని తెలిపారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఎస్ఐ ముత్యాల రమ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సమాజంలో పెరుగుతున్న విపరీత ధోరణులు, ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితలను కోల్పోతుండటం పట్ల ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదకరమైన ధోరణిని నిర్మూలించి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆమె పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం జరిగే అనార్థాలపై బుధవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీ హై స్కూల్ విద్యార్థులకు పోలీస్ సిబ్బందితో కలిసి ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యాల రమ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం వలన శారీరకంగా, మానసికంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కుటుంబాలు కూడా చిన్నాభిన్నమవుతాయని, ఆర్థికంగా నష్టపోతారని హెచ్చరించారు. అంతేగాకుండా సామాజికంగా



నేరాలు పెరిగి, శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని అన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆమె హితవు పలికారు. డ్రగ్స్ వాడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఎస్ఐ రమ కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జడ్పీ హై స్కూల్ హెడ్మాస్టర్ జోన్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పోస్టాఫీసు నిర్మాణం చేపట్టాలి

### ఎంపికి నందిపేట నాయకులు వినతి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా పోస్టాఫీసు అద్దె ఇంట్లో ఉంటుందని, కొత్త భవన నిర్మాణం చేయించాలని నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్‌కు నందిపేట వాసులు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల ముందు స్తలం ఎప్పుడో కేటాయించారని ఆ స్తలంలో కొత్తగా భవన నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. అవసరమైన నిధులు కేటాయించాలని నందిపేట్ నాయకులు విన్నవించుకున్నారు.

## నందిపేట్‌లో కల్తీపాల విక్రయాలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో కల్తీపాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మండల కేంద్రంలో పలు పాల కేంద్రాలున్నా కొందరు పాలను కల్తీచేసి ఫ్రిడ్స్‌లో పెట్టి నిలువ చేస్తారు. ఇవి దుర్ఘంధంగా వాసన వస్తే అవి కల్తీ అయినట్టు. వీరు పాల డబ్బాలను నీటిలో కల్పి ప్రిడ్జ్ పెడితే చిక్కపడతాయి. కొనుగోలుదారులు పాలను వాసన చూడరు. కేంద్రం వారు పోసిన పాలను తీసుకొని పోతారు. ఇంటిదగ్గర చూస్తే వాసన వస్తాయి. పాల కొరత ఉండడంతో ఇలా చేస్తున్నట్టు తెలిసింది. కిలో పాల డబ్బా తో మూడు నాలుగు రేట్ల డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ విసయం గురించి అడిగితే దురుసుగా ప్రవర్తిసున్నారని ఆరోపణ. ఈ విషయంలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్, మండల రెవెన్యూ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మినీ ట్యాంక్ బండ్ వద్ద మాక్‌డ్రిల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మినీ ట్యాంక్ బండ్ రఘునాథ్ చెరువు వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎవరైనా ప్రమాదవశాత్తు నీటిలో చిక్కుకుంటే ఏ విధంగా రక్షించవచ్చునని బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహించామని జిల్లా అగ్నిమాపక అధికారి పరమేశ్వర్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో జిల్లా ఫైర్ ఎస్‌డిఆర్‌ఎఫ్ 7వ బెటాలియన్ డిఎస్ఆర్ఎఫ్, జిల్లా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన గజ ఈతగాళ్లు, వైద్యసిబ్బంది అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రమాదం జరిగితే 8712699224, 8712699225, 8712699141 లను సంప్రదించాలన్నారు.

# జాన్కంపేట్‌లో వారాంతపు సంత ప్రారంభం

### గ్రామస్తులకు అందుబాటులోకి నిత్యావసరాలు

**ప్రజాపక్షం/ ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్థం వీక్లి మార్కెట్ ప్రారంభమైంది. గ్రామానికి చెందిన యువత చొరవతో ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ యువకులైన ఉప్పు, సురేష్, అగ్గు కృష్ణ, వెల్మల మురళి, తాహెర్ తదితరులు ఈ మార్కెట్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఇకపై ప్రతీ బుధవారం జాన్కంపేట్ వారాంతపు సంత నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ వారాంతపు సంతలో ఆకు కూరలు, కూరగాయాలతో పాటు నిత్యావసర సరుకులు కూడా లభ్యమయ్యేలా దుకాణాలను ఏర్పాటు చేశారు. దీని వల్ల గ్రామస్తులు తమ రోజువారి అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పింది. ఈ ప్రయత్నం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు భారీగా దుకాణ సముదాయాలు వెలిశాయి.





## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

### అదనపు కలెక్టర్ నగేష్

**ప్రజాపక్షం/మెదక్ :** మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ ను అదనపు కలెక్టర్ నగేష్ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పోరాడాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనారిటీ జామల నాయక్, సిడిపిఓ హేమ భార్గవి, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/రాంచంద్రాపురం :** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుయనున్న నేఫథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేఫథ్యంలో పటాన్చెరు నియోకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు మాజీ ప్రజాప్రతినిదులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రదానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి విద్యుత్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి మున్సిపాలిటీల పరిధిలో డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పాపన్నపేటలో ఘనంగా టిఎల్ఎం మేళా

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 50 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సుమారు 128 ఎగ్జిబిట్లు తెచ్చారు. ఇందులో ఎంపికైన వాటిని మెదక్ జిల్లాస్థాయి ఎగ్జిబిట్ల ఎంపిక కార్యక్రమానికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ,కుర్తివాడ,కొత్తపల్లి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాస రావు, రామ్ కిషన్, మహేశ్వరి, దత్తురెడ్డి, వివిధ కమిటీల ఉపాధ్యాయులు పంతులు రాజు,బాల రాజు,మంగ నర్సింలు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో గేదెల మృతి

### మాల్యా తండాలో అర్ధరాత్రి ఘటన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నాం.. దానికి తోడుగా పాడి పశువులు ఉంటే జీవనధారానికి మరింత చేదోడుగా ఉంటుందని భావించి గేదెలను పెంచుతుంటే దురదృష్టవశాత్తు విద్యుత్ ప్రమాదంలో గేదెల షెడ్డు పూర్తిగా కాలిపోయిన సంఘటన మండలంలోని మాల్యా తండాలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.

స్థానికులు, బాధితల కథనం ప్రకారం.. మాల్యా తండాకు చెందిన బానోత్ లక్ష్మణ్, బానోత్ పాండు ఇద్దరికీ గేదెల షెడ్డు ఉన్నది. గేదెల షెడ్డుపై నుండి వేసిన వ్యవసాయ బోరుకు కనెక్షన్ ఉన్న సర్వీస్ వైర్ తో మంటలు చెలరేగి ప్రమాదవశాత్తు గేదెల షెడ్డుపై తెగిపడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, షెడ్డులో ఉన్న రెండు గేదెలు, ఐదు దూడలు అగ్నికి ఆహుతయ్యాయి. పక్కనే ఉన్న 650 గడ్డిమోపులు కూడ పూర్తిగా దగ్ధమైపోయి భారీగా ఆస్తి నష్టం జరిగినదని తెలిపారు. షెడ్డులో ఉన్న మరో 6 గేదేలకు, దూడలకు తీవ్ర గాయాలు అయ్యాయని విలపిస్తూ తెలిపారు. ప్రమాదం విషయం అందుకుని ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురుదమయంగా ఉండడంతో ఫైర్ సిబ్బంది అక్కడికి వెళ్ళడానికి తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది.

ప్రమాద ఘటనను స్థానికుల తెలుసుకున్న తహసీల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో మండల గిర్ధవర్ కిషన్ పంచనామా నిర్వహించి అధికారులకు నివేదిక అందజేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని తాండ వాసులు డిమాండ్ చేశారు.

# పోడు భూముల రైతులకు అండగా బిఆర్ఎస్

### మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో పోడు రైతులకు బిఆర్ఎస్ అండగా ఉండి పోరాటం చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి స్పష్టం చేశారు. సిర్పూర్ నియోజకవర్గం, చింతల మానెపల్లి మండలం దిందా గ్రామ రైతులు చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టగా, జిల్లా సరిహద్దు వంటిమామిడి వద్ద బుధవారం సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. గత 50 ఏండ్లుగా సాగుచేసుకుంటున్న పోడు భూములను లాక్కోవడం తగదని నిలదీశారు. సొంత గ్రామం దిందా నుండి 400 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదని విమర్శించారు. పేద రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి ఫారెస్ట్ అధికారులు పోడు భూముల వద్దకు వెళ్లకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే అక్కడి బీజేపీ ఎమ్మెల్యే పోడు రైతులకు అండగా నిలవాలని అన్నారు. పోడు రైతుల పట్ల ప్రభుత్వ చర్యలను వెంటనే ఉపసంహరించని పక్షంలో పోడు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అండగా బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మనోహర్ పటేల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 16న ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్లకురుమల సాంస్కృతిక సమ్మేళనం




**ప్రజాపక్షం/హనుమకొండ :** ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లులో 'యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌వరంగల్' వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఈనెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గొల్లకురుమలు భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేందుకు 'గొల్లకురుమ సాంస్క్రతిక సమ్మేళనం' నిర్వహణకు కసరత్తు పూర్తయింది. తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ నగరంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న భారీ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్యాతిథిగా, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరవనున్నట్లు కుడా మాజీ చైర్మన్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ బుధవారం మీడియా సమావేశంలో తెలిపారు.

ఐదువేల మంది వందే జగద్గురు భక్తులు హాజరయ్యే ఈ క్రిష్ణ తత్వంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్ లు భక్తి పారవశ్యులవనున్నట్లు సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. సినీరంగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తున్న గొల్లకురుమ వర్ధమాన సినీ సంగీత దర్శకులు, రచయితలు, కవులు, గాయకులు, జానపద కళాకారులు వేడుకల్లో గొల్లకురుమ సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టనున్నారని తెలిపారు. 16న హనుమకొండ రాంగనగర్ లోని బీసీ భవన్ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు సాగే శ్రీక్రుష్ణుడి శోభాయాత్రలో వేలాది మంది గొల్లకురుమలు, భగవత్ బంధవులు శోభాయాత్ర నిర్వహించనున్నట్టు, రెండు వేల మంది యువత, జానపద కళాకారుల ఆటపాటతో శ్రీక్రుష్ణుడి శోభాయాత్ర కొనసాగుతుందని సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యుడు కెంచ కుమారస్వామి, కార్పొరేటర్ బొంగు అశోక్, అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాజ్ యాదవ్, యాదవ మహాసభ నేతలు బుట్టి శ్యాం యాదవ్, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్,మాదం రజిని కుమార్ యాదవ్, దూదయ్య యాదవ్, చెన్నమల్లు యాదవ్, సమ్మయ్య యాదవ్, టివైఎస్ఎస్ రాష్ట్ర నేతలు బొంగు రాజు యాదవ్, బోయిని బిక్షపతి యాదవ్, పర్వతాలు యాదవ్,కనక రాజు యాదవ్, ప్రమోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి హత్యాయత్నం

### చెవి కమ్మలు ఎత్తుకెళ్లాడంటూ ఆరోపిస్తున్న మహిళ



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ అటవీ ప్రాంతంలో మహిళపై హత్యాయత్నం కలకలం రేపింది. ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం రహదారి అడవి ప్రాంతంలో నుండి రక్తం మరకలతో రహదారిపైకి మహిళ పరిగెత్తుకు రాగా అటుగా వెళ్లిన స్థానికులు గమనించి అంబులెన్స్ సహాయంతో నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెదక్ మండలం జాన్కంపల్లి సంగాయ గుడి తండాకు చెందిన మాలోత్ బిక్కీ భర్త శీను అని తెలియజేసింది సదరు మహిళ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో హవేలీ ఘనపూర్‌కు చెందిన వ్యక్తితో బస్సు దిగి అటవీ ప్రాంతంలోకి వెళ్ళామని అనంతరం మద్యం సేవించి తన చెవికి ఉన్న బంగారు కమ్మలు లాక్కొని తనపై బండరాయి కర్రతో దాడి చేసి హత్యచేయాలని చూశాడని సదరు మహిళ ఆరోపించింది.

## డ్రగ్స్, గంజాయి, మహమ్మారిని పారద్రోలుదాం : ఎస్ఐ రాజేష్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలుదామని నిజాంపేట స్థానిక ఎస్సై రాజేష్ అన్నారు. మండలంలోని నందిగామ గ్రామంలో ఓ ప్రైవేట్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మద్యపానం, గంజాయి, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గంజాయి డ్రగ్స్‌ను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ఉన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు లేకుండా నార్కోటిక్ తనిఖీలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం మండల కేంద్రమైన శివ్వంపేట బస్టాండ్ వద్ద, పలు చోట్ల బాంబు స్వాడ్, డాగ్ స్వాడ్, నార్కోటిక్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగినది. ఈసందర్భంగా ఎస్ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు, దొంగతనాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని, భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అనుమానిత ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామని ఆయన అన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానితులు కనబడిన గాని స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, బాంబు స్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా లోకమాత అహిల్యాబాయి వర్ధంతి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** లోక మాత అహల్యాభాయి వర్ధంతి కార్యక్రమం బుధవారం గజ్వేల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి లోకమాత అహల్యాబాయి హోల్కర్ విగ్రహన్ని గజ్వేల్ లో ఆవిష్కరించి ఏడాది పూర్తయినట్లు స్పష్టం చేశారు. లోకమాత అహిల్యాబాయి హోల్కర్ సామాన్య కుటుంబంలో జన్మించి స్వయం ప్రతిభతో ఇండోర్ మహారాణిగా ఎదిగగా, బాల్యంలోనే కత్తి సాము, గుర్రం స్వారీ, విని విద్యతో పాటు గణితం తదితర విద్యలు అభ్యసించినట్లు తెలిపారు. అలాగే వితంతువులకు చేయూత, ఉపాధి అవకాశాల కల్పించినట్లు గుర్తు చేశారు. సామాజిక సమరసత వేదిక నేతలు డాక్టర్ మీలా శ్రీధర్, డాక్టర్ శివకుమార్, నాగేందర్, మొనగారి రాజు, నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, ఎర్రవాడ అరవింద్, చిలసాగరం ప్రవీణ్, బైరి రవి, గడియారం రాజేశ్వర్ చారి పాల్గొన్నారు.